

దద్దరిల్లిన కలెక్టరేట్

- అంగన్‌వాడీల ముట్టడి
- భారీగా మోహరించిన పోలీసులు
- బారికేడ్లు తోసుకొని లోపలికి వెళ్లే ప్రయత్నం
- సీఎం జగన్ తీరుపై మండిపడిన నాయకులు

కర్నూలు (హాస్పిటల్), డిసెంబరు 3: అంగన్‌వాడీల కలెక్టరేట్ ముట్టడితో ఆ ప్రాంతం దద్దరిల్లింది. కార్యకర్తలు, ఆయాల నినాదాలతో హోరెత్తింది. తమ న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలని అంగన్‌వాడీలు దీక్షలకు దిగి 23 రోజులు అవుతోంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి చలనం లేకపోవడంతో బుధవారం కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చా రు. ఉద్యమాన్ని అణచివేయాలని చూసినా చాలా మంది అంగన్‌వాడీలు వివిధ మండలాల నుంచి పలు మార్గాల్లో కలెక్టరేట్‌కు చేరుకున్నారు. సీఎం జగన్ విధానాలకు వ్యతిరేకంగా గళమెత్తారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ, జిల్లా నాయకులు రుక్మిణి, చౌడేశ్వరి, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షురాలు నిర్మలమ్మ, అధ్యక్షురాలు రేణుక ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడి నిర్వహించారు. వీరిని అడ్డుకునేందుకు పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. గేట్లు దాటి లోపలికి వెళ్లకుండా బారికేడ్లు అడ్డం పెట్టారు. డీఎస్పీ విజయశేఖర్ ఆధ్వర్యంలో వందల మంది పోలీసులు, మహిళా పోలీసులు అడ్డంగా నిలబడ్డారు. వారిని లెక్క చేయకుండా బారికేడ్లు తోసుకొని లోపలికి వెళ్తున్న మహిళను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ధర్నా చేశా రు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, నగర కార్యదర్శి చంద్రశేఖర్, అంగ న్ వాడీ సంఘాల నా య) కొ) ల) జా న కి , ఉమాదేవి, మరియమ్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు హాజరై మాట్లాడారు.

● నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరు

అంగన్‌వాడీల ఉద్యమాన్ని నిర్బంధాలతో అడ్డుకోలేరు. కలెక్టరేట్ ముట్టడికి వస్తున్న అంగన్‌వాడీలను గృహ నిర్బంధం చేయడం, మార్గమధ్యంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం దుర్మార్గమైన చర్య. తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు జీతం ఎక్కు ఇస్తానని ప్రతిపక్ష నేతగా జగన్ హామీ ఇచ్చి మాట తప్పారు. వివిధ రూపాల్లో ఆందోళనలు చేసినా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోతే డిసెంబరు 12 నుంచి తప్పని పరిస్థితుల్లో అంగన్‌వాడీలు సమ్మెలోకి వెళ్లారు. 23 రోజులైనా చర్చలు జరపకపోవడం సీఎం జగన్ నియంతృత్వానికి నిదర్శనం.

- ఎంఏ గఫూర్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



మాట్లాడుతున్న గఫూర్

● జగన్ దిగివచ్చే దాక ఆందోళన ఆగదు

సీఎం జగన్ దిగొచ్చి మా సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన ఆగదు. సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. వివిధ రకాలు ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులను పంపి బలవంతంగా అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగుల గొడుతున్నారు. ఈ రోజు మమ్మల్ని అణచివేయడమే కాదు రేపు మీకు కూడా అదే పరిస్థితి వస్తుంది. రేపు మీరు ఆందోళన చేస్తే ఇదే తరహాలో వ్యవహరిస్తుందని ఉద్యోగులు గుర్తుంచుకోవాలి. జగన్ మెడలు వంచి మన డిమాండ్లు సాధించుకుంటాం.

- లలితమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)





కోడుమూరు పట్టు చీరలకు
అరుదైన గౌరవం

- 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్'కు కాంస్య పతకం



కర్నూలు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): చీరలోని గొప్పతనం తెలుసుకో.. ఆ చీరలోని అమ్మతనం పంచుకో..! అంటూ ఓ సినీ కవి చీరకు ఉన్న గొప్పతనాన్ని చాటిచెప్పారు. అలాంటి అందమైన చీరలు తయారు చేసే కర్నూలు జిల్లా చేనేతలకు అరుదైన గౌరవం దక్కింది. పేరుకు గద్వాల చీరలే అయినా ఆ చీరలు నేసేది జిల్లా చేనేతకారులే. తన నైపుణ్యంతో పోగు పోగు వడికి ఊహలకు అందని డిజైన్లతో చీరలు ఉత్పత్తి చేస్తున్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్' గుర్తింపులో జిల్లా చేనేతలు గద్వాల జరీ అంచు పట్టు చీరల తయారీలో గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు, నందవరం, నాగులదిన్నె, కోసిగి, గోనెగండ్ల, గూడూరు ప్రాంతాల్లో మగ్గాన్ని నమ్ముకొని వేలాది మంది చేనేత కార్మికులు జీవనం సాగిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 43 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. 25 వేల మందికి పైగా మగ్గం ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఒకప్పుడు కాటన్ చీరలు, టవాళ్లు, లుంగీలు, దోమతెరలు, జంఖానాలు వంటి వస్త్ర ఉత్పత్తులు చేసేవారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళల అభిరులకు అనుగుణంగా గద్వాల జరీ అంచు పట్టు చీరల వైపు అడుగులు వేశారు. గద్వాల పట్టు చీరల్లో కాటన్, సీకో, బుట్ట, పైటాన్, బ్రోకెట్ వంటి డిజైన్లతో చీరలు తయారు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం టెక్స్‌టైల్, హస్తకళలు ద్వారా ఉపాధి పొందుతున్న వివిధ జిల్లాల సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంగా వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కార్యక్రమనికి శ్రీకారం చుట్టింది. ప్రతి జిల్లా నుంచి ఒక ఉత్పత్తిని ఎంపిక చేసి బ్రాండింగ్ విస్తృత ప్రచారం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. బుధవారం ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రంలో అవార్డులను ప్రకటించారు. జిల్లాలో కోడుమూరు చేనేతకారలు ఉత్పత్తి చేసే గద్వాల జట్టు చీరలకు జాతీయ స్థాయిలో కాంస్య పతకం దక్కింది. దేశ వ్యాప్తంగా 538 జిల్లా నుంచి వివిధ ఉత్పత్తులతో దరఖాస్తులు చేయగా.. అందులో 64 ఉత్పత్తులను ఎంపిక చేశారు. వాటిని కూడా సమగ్ర పరిశీలన అనంతరం 10 అవార్డులు ఎంపిక చేస్తే.. వాటిలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఆరు జిల్లాలు ఎంపిక కావడం విశేషం.

అధిష్ఠానానికి ఏం తెలుసు?

- తప్పుడు సర్వేలు చేశారు
- సమన్వయకర్తగా మాచానిని మార్చాల్సిందే
- లేదంటే వైసీపీ గెలుపు లేనట్టే
- ఎమ్మిగనూరు వైసీపీ నాయకులు



విలేకరులతో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

ఎమ్మిగనూరు, జనవరి 3: అధికార వైసీపీ నేతల్లో ధిక్కార స్వరం పెరిగింది. ఎమ్మిగనూరు టికెట్ అంశంపై ఆ పార్టీలో ముసలం ఏర్పడింది. బుధవారం వైసీపీ అధిష్ఠానంపై సొంత పార్టీ నాయకులు విమర్శలు గుప్పించారు. 'వైసీపీ అధిష్ఠానానికి ఏమీ తెలియదు. నియోజకవర్గానికి వచ్చి సమావేశం పెట్టి ఇక్కడ పార్టీ నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తల అభిప్రాయం తెలుసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు..' అంటూ వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మిగనూరు ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ కేశన్న, ముగతి, దేవిబెట్ట సర్పంచులు విరుపాక్షిరెడ్డి, వెంకటరామిరెడ్డి, కోటేకల్ సర్పంచ్ భర్త లక్ష్మన్న, వైసీపీ నాయకుడు సోగనూరు భీమిరెడ్డి తదితరులు విలేకరుల సమావేశంలో వైసీపీ అధిష్ఠానం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన మాచాని వెంకటేష్ ఎప్పుడూ తమ పార్టీలో లేడన్నారు. కనీసం సభ్యత్వం కూడా లేదన్నారు. ఆయనంటే ఎవరికి ఇష్టం లేదన్నారు. ఆయన నాయకత్వాన్ని తామంతా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. అధిష్ఠానం మరోమారు ఆలోచించి నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. పార్టీలో ఎవరూ బీసీ నినాదం చేయలేదన్నారు. ఐప్యాక్ తప్పుడు సర్వేలు చేసి అధిష్ఠానానికి తీసుకెళ్లిందని ఆరోపించారు. చెన్నకేశవరెడ్డి కుటుంబానికే టికెట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సీఎం జగన్ కూడా ఒక్కసారి ఆలోచించి నిర్ణయన్ని మార్చుకోవాలని, లేనిపక్షంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే సీటుపై ఆశలు వదులుకోవాలన్నారు.

ఈ మీటర్లు మాకొద్దు...

ధ్వంసం చేసిన రైతులు

ఆస్పరి, జనవరి 3: వ్యవసాయ బోర్లకు విద్యుత్ మీటర్లు మాకొద్దంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పరి మండలంలోని కైరుప్పల గ్రామంలో అధికారులు ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లను నేలకేసి కొట్టి ధ్వంసం చేసి రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంటలకు పెట్టిన పెట్టుబడులు దక్కక, అరకొర పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల తాము అప్పులపాలవుతున్నామన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయ పంపుసెట్లకు కూడా వైసీపీ ప్రభుత్వం మీటర్లను ఏర్పాటు చేసిందన్నారు. మీటర్ల ఏర్పాటు రైతుల మెడకు ఉరితాళ్లుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు శాపంగా మారిన జీఓ నెం.21ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, మండల కార్యదర్శి రంగన్న, సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, నాయకులు ఉరుకుంద, ఆంజనేయులు, సీపీఐ నాయకులు శ్రీనివాసులు, రాజశేఖర్, చిన్న నర్సప్ప, గిడ్డయ్య, రమేష్, రేవంత్ కుమార్ చందు, రైతులు పాల్గొన్నారు.



ఆస్పరి మండలం కైరుప్పల గ్రామంలో విద్యుత్ మీటర్లను పగలగొడుతున్న రైతులు

పెరుగుతున్న ఎండు మిర్చి ధరలు

- క్వింటా గరిష్ఠంగా రూ.26,001

ఆదోని (అగ్రికల్చర్), జనవరి 3: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎండు మిర్చి ధరలు పెరిగాయి. దీంతో ఎండుమిర్చిని విక్రయించుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. బుధవారం అత్యధికంగా దేవనార్ డీలక్స్ (డీడీ) రకం, సిజెంట 2043 రకం మిర్చి క్వింటం గరిష్ఠంగా రూ.26,001 పలికింది. బ్యాడిగి రకం మిర్చి రూ.23,022, తేజ రకం ఎండుమిర్చి రూ.21,200 పలికాయని మార్కెట్ యార్డు కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం, బుధవారం ఎండు మిర్చి కొనుగోళ్లు ఉంటాయని తెలిపారు.



ఎండు మిర్చిని పరిశీలిస్తున్న వ్యాపారులు



కర్నూలు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వైసీపీ టికెట్ కోసం చివరి వరకు పోరాటం చేద్దాం.. అప్పటికీ నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్‌లో చేరిపోదాం..! పలువురు ఎమ్మెల్యేలు, అధికార పార్టీ టికెట్ ఆశిస్తున్న ముఖ్య నాయకులకు ఉన్న ఆప్షన్ ఇది. నిన్నటి దాకా అంటరాని పార్టీగా ఉన్న కాంగ్రెస్ ప్రస్తుతం కొందరికి నడిసంద్రంలో నావలా కనిపిస్తోంది. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ (పీసీసీ) పగ్గాలు చేపడతారని ప్రచారం జోరుగా సాగడం ఇందుకు ప్రధాన కారణం. సీట్లాటలో సీఎం జగన్ పలువురు ఎమ్మెల్యేలకు ఉద్వాసన పలకడం ఖాయమని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. షర్మిల కాంగ్రెస్ పగ్గాలు చేపడితే ఆ పార్టీ టికెట్‌పై పోటీ చేసేందుకు పలువురు పావులు కదిపే అవకాశం ఉంది.

చూద్దాం..!



- టికెట్ల మార్పుపై వైసీపీ ఎమ్మెల్యేల ధోరణి
- సీటు రాకుంటే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధం
- ఆశావహులకు ఆశాదీపంగా వైఎస్ షర్మిల
- పీసీసీ పగ్గాలు చేపడితే భారీగా సమీకరణలు



● వైసీపీ కాదంటే కాంగ్రెస్ ఉందిగా



మంత్రి గుమ్మనూరు జయరాం ఆలూరు నియోజకవర్గం నుంచి 2009లో ప్రజారాజ్యం టికెట్‌పై పోటీ చేసి ఓడిపోయారు. 2014, 2019లో వైసీపీ టికెట్‌పై పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఈయనకు ఈసారి వైసీపీ టికెట్ ప్రశ్నార్థకంగా మారింది. చివరి వరకు టికెట్ కోసం పోరాడి.. అప్పటికీ దక్కకపోతే ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ఉందిగా అని భావిస్తున్నట్లు సమాచారం. ఎలాగైనా ఆలూరు నుంచే పోటీ చేసేందుకు సరిహద్దు కర్ణాటకకు చెందిన ముఖ్యమైన నాయకులతో సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆరు నెలల క్రితమే ఆలూరు టికెట్ ఇచ్చేది లేదని మంత్రి గుమ్మనూరుకు జగన్ స్పష్టత ఇచ్చారని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. టీడీపీ నాయకురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆ పార్టీని వీడి సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. బొజ్జమ్మకు ఆలూరు, కర్నూలు ఎంపీ టికెట్ మంత్రి జయరామ్‌కు ఇస్తున్నట్లేనని వైసీపీ నాయకులే అంటున్నారు. ఆలూరు నియోజకవర్గంలో మంత్రి, ఆయన కుటుంబ సభ్యులపై ఉన్న తీవ్ర వ్యతిరేకత కారణంగా రాబోయే ఎన్నికల్లో అదే వాల్మీకి సామాజికవర్గానికి చెందిన బొజ్జమ్మ, చిప్పగిరి జడ్పీటీసీ సభ్యుడు విరుపాక్షిలో ఒకరు లేదంటే దివంగత మాజీ ఎమ్మెల్యే పాటిల్ నీరజారెడ్డి కుమార్తె పాటిల్ హిమవర్షిణీరెడ్డిని బరిలోకి దింపాలని వైసీపీ అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. ఎంపీగా పోటీ చేసేందుకు ఆసక్తి లేని మంత్రి గుమ్మనూరు ఎలాగైనా వైసీపీ టికెట్ దక్కించుకోవడానికి చివరి వరకు ప్రయత్నాలు చేసి.. అప్పటికీ కుదరకపోతే కాంగ్రెస్ టికెట్‌పైన పోటీ చేసేందుకు కూడా సన్నాహాలు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మంత్రి గుమ్మనూరు సోదరుడు బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర కర్ణాటక సీఎం సిద్ధరామయ్య క్యాబినెట్‌లో మంత్రిగా ఉన్నారు. సోదరుడు నాగేంద్ర ద్వారా కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కలిసినట్లు సమాచారం.

● ఆదోని నుంచి పోటీకి ఇక్బాల్



ఆదోని నియోజకవర్గం నుంచి రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు రిటైర్డ్ డీఐజీ, ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్ పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. తనకే టికెట్ అన్న ధీమాతో ఉన్న ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి, ఆయన వర్గీయులకు తాజా రాజకీయ సమీకరణలు మింగుడు పడడం లేదు. ఆదోని నుంచి తనకు తప్పా ఇతరులకు టికెట్ ఇచ్చే ఆలోచన సీఎం జగన్‌కు లేదని, ఎలాంటి సర్వేలు జరగలేదని తన సన్నిహితులతో అన్నట్లు సమాచారం. అయితే.. సీఎం జగన్ పలువురు ఎమ్మెల్యేలకు ఉద్వాసన పలుకుతున్నారని, అందులో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఉన్నారని ఆ పార్టీలోనే చర్చ జరుగుతోంది. ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని మార్చాల్సి వస్తే.. అక్కడి మెజార్టీ ఓటు బ్యాంక్ కలిగిన ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ షేక్ మహ్మద్ ఇక్బాల్‌ను పోటీకి దింపనున్నారని సమాచారం. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీలో డిగ్రీ వరకు చదువుకున్న ఇక్బాల్‌కు ఇక్కడ బంధువులు, మిత్రులు, సన్నిహితులు ఉండడంతో ఇక్కడ పోటీకి ఆసక్తి చూపుతున్నారు.

● ఆ దిశగా మరికొందరు..

సీఎం జగన్ ఆడుకుంటున్న సీట్లాటలో కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవికి టికెట్లు ప్రశ్నార్థకమే అన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పటి వరకు తాడేపల్లి నుంచి పిలుపు రాకపోవడంతో టికెట్ తమకే వస్తుందని సన్నిహితులతో ఆ ఎమ్మెల్యేలు అన్నట్లు తెలిసింది. ఒకవేళ మార్పు అనివార్యమైతే వీరు కూడా కాంగ్రెస్‌లో చేరే అవకాశం లేకపోలేదు. వైఎస్ షర్మిల్ ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపడతారనే ప్రచారం ఊపందుకుటవడంతో ఆమె ఆశావహులకు ఆశాదీపంలా కనిపిస్తున్నారు.



హఫీజ్‌ఖాన్



శ్రీదేవి



సుధాకర్

25న చంద్రబాబు పర్యటన

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు



కర్నూలు(అర్బన్), జనవరి 3: చంద్రబాబు నాయుడు జిల్లాల పర్యటనలో భాగంగా ఈనెల 25న చలో పత్తికొండకు రా.. కదిలి రా అనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైఫల్యాలను ఎండగడుతూ పార్లమెంట్ జిల్లాల పర్యటనలో భాగంగా జిల్లాకు రానున్నారని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ఆరాచకాలతో ప్రజలు అల్లాడి పోతున్నారని, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, విద్యుత్ చార్జీల పెంపు, ఆస్తి, చెత్త పన్ను, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం, నిరుద్యోగులకు జరిగిన అన్యాయం, ప్రతిపక్ష పార్టీలపై కేసుల నమోదు వంటి అనేక సమస్యలపై చంద్రబాబు పోరాటం చేశారని గుర్తు చేశారు. మరోసారి జగన్ అరాచక పాలనను ఎండగట్టి ప్రజలకు భరోసా ఇచ్చేందుకు జిల్లాల పర్యటనలు చేపట్టనున్నారని తెలిపారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

రాహుల్‌ను ప్రధాని చేసే లక్ష్యంతో పని చేద్దాం

వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి



సమావేశంలో మాట్లాడుతున్న మస్తాన్‌వలి

కర్నూలు(అర్బన్), జనవరి 3: రాహుల్ గాంధీని ప్రధానిని చేసే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.మస్తాన్ వలి అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా కమిటీ అధ్యక్షుడు కే బాబురావు ఆధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్ బాగుండాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్యాకేజీ వస్తుందని తెలిపారు. నూతన నాయకత్వాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థులను ఒక చోటు నుంచి మరో చోటుకు మార్పులు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. చెల్లదనుకున్న రూపాయి మరో ప్రాంతంలో చెల్లుతుందని నమ్ముతున్నారని అన్నారు. సమీక్షలో పీసీసీ ఉపాధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగ మధుయాదవ్, పీసీసీ అధికార ప్రతినిధి కరుణాకర్‌బాబు పాల్గొన్నారు.

డిగ్రీలో 13 మంది డీబార్

కర్నూలు(అర్బన్), జనవరి 3: డిగ్రీ 1, 5 సెమిస్టర్ పరీక్షల్లో 13 మంది విద్యార్థులు డీబార్ అయ్యారని పరీక్షల విభాగం కన్వీనర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని 16 పరీక్షా కేంద్రాల్లో 1వ సెమిస్టర్‌కు 11,309 మందికి 9,940, 5వ సెమిస్టర్‌లో 7,515 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 6,804 మంది విద్యార్థులు హాజరయ్యారు.

రాఘవరాయడికి స్వర్ణ కవచ సమర్పణ సేవ

మంత్రాలయం, జనవరి 3: వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి బంగారు కవచం సమర్పణ సేవ రమణీయంగా చేశారు. ధనుర్మాస బుధవారం సప్తమి శుభదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంగారు, వెండి, పట్టు వస్త్రాలు, బెంగళూరు నుంచి తెచ్చిన ప్రత్యేక పుష్పాలు, బంగారు కవచంతో బృందావనాన్ని అలంకరించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఎమ్మిగనూరు, జనవరి 3: చికిత్స పొందుతూ మహబూబ్(23) బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని తీసుకొని ఎమ్మిగనూరు పట్టణంలోని శివ సర్కిల్‌కు చేరుకోగానే విషయం తెలుసుకున్న మృతుని బంధువులు, స్నేహితులు, ముస్లిం యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆందోళనకు దిగారు. దాడికి పాల్పడిన నిందితులను వెంటనే ఆరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఆందోళనకు దిగటంతో సర్కిల్‌లో ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ మోహన్ రెడ్డి శివసర్కిల్‌కు చేరుకొని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడి నిందితులను త్వరలో పట్టుకొని చట్టప్రకారం శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు. మహబూబ్ మూడు రోజుల క్రితం పట్టణంలోని లక్ష్మీపేటలో గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.

దశరథరామిరెడ్డిని విడుదల చేయాలి

కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాల నిరసన



మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు

కర్నూలు(కల్చరల్), జనవరి 3: రాయలసీమ సాగునీటి సాధన సమితి కన్వీనర్ బొజ్జా దశరథరామిరెడ్డిని తక్షణమే విడుదల చేయాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం కర్నూలు కలెక్టరేట్ ముందు గల మహాత్ముని విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. రాయలసీమ ప్రజా సంఘాల సమన్వయ వేదిక కన్వీనర్ అరుణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు జగన్నాథం, విరసం నాయకుడు పాణి, సీపీఐ నాయకుడు రామకృష్ణారెడ్డి, రాయలసీమ విద్యార్థి సంఘాల నాయకులు రవికుమార్, సీమకృష్ణ, వీవీ నాయుడు, ఎస్‌డీపీఐ నాయకుడు చాంద్ బాషా, పౌర హక్కుల సంఘం నాయకుడు అల్లాబకాష్, టీడీపీ నాయకుడు పెరుగు పురుషోత్తమ రెడ్డి, విద్యావంతుల వేదిక నాయకులు భాస్కరరెడ్డి, రత్నం ఏసేపు, రాయలసీమ ప్రచురణల నిర్వాహకులు వెంకటకృష్ణ, మారుతి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీమ నీటి ప్రాజెక్టుల కోసం, సీమ హక్కుల కోసం గొంతువిప్పుతున్న నాయకులను రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. అన్ని ప్రభుత్వాలు రాయలసీమ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వున్నాయని అన్నారు. రాయలసీమ ప్రజలు రాబోయే ఎన్నికల్లో తమ ప్రజా ప్రతినిధులను సీమ సమస్యలపై నిలదీయాలని, అప్పుడే సీమ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ దిగిపోతేనే సమస్యలు పరిష్కారం: బీవీ



మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు, జనవరి 3: సీఎం జగన్ దిగిపోతే తప్ప మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కావని మాజీ ఎమ్మెల్యే బీవి జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. దీక్షా శిబిరానికి టీడీపీ నాయకులతో కలిసి వెళ్లి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముద్దుల మీద ముద్దులు పెట్టి హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టిన జగన్ నేడు మున్సిపల్ కార్మికులతో పాటు ఇతర చిరుద్యోగుల సమ్మె చేస్తున్నా స్పందించకపోవటం దారుణమన్నారు. మాట తప్పను మడమతిప్పను అని చెప్పుకునే జగన్ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన మాట ఎలా తప్పారని ప్రశ్నించారు. నవరత్నాల పేరుతో బటన్ నొక్కుతు సంక్షేమ పథకాలు నేరుగా అందిస్తున్నాని చెబుతున్న జగన్ పీకను త్వరలో ప్రజలు నొక్కుతారన్నారు. ఇక ఉండేది వంద రోజులేనని వైసీపీకి రాష్ట్ర ప్రజలు రాజకీయ సమాధి కడతారని హెచ్చరించారు. కార్మికుల పోరాటానికి టీడీపీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ, సీపీఐఎంల్ నాయకులు గోవిందు, రంగన్న, రాజు, హనీఫ్ సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఏఐటీయూసీ నాయకులు తిమ్మగురుడు, నాయకులు రాముడు, రాజు, ప్రసాద్, బీసీ సంఘం నాయకులు గణేష్, బాలరాజు, సత్యన్న పాల్గొన్నారు.

మామిడి, చీని మొక్కల నరికివేత

● పోలీసులకు బాధిత రైతు ఫిర్యాదు



పొలంలో నరికిన మామిడి మొక్కలను పరిశీలిస్తున్న ఎస్ఐ

రుద్రవరం, జనవరి 3: కొండమాయపల్లె గ్రామానికి చెందిన పెద్దజమాల్ అనే రైతు వెలగలపల్లె రెవెన్యూ పరిధిలోని 51, 42 సర్వే నెంబర్ల లోని 1.15 ఎకరాల్లో నాటిన మామిడి, చీనీ టెంకాయ చెట్లను మంగళవారం రాత్రి నరికినట్లు బుధవారం బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాలివీ.. పెద్దజమాల్ రెండేళ్ల క్రితం మామిడి చెట్లు నాటారు. మామిడి 72, చీనీ 22, కొబ్బరి 51 మొక్కలు నరికినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సుమారు రూ.1.25 లక్షలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ల నుంచి పెంచుతున్న ప్రతి చెట్టును నేల మొదలుకు నరికి పడేశారని రైతు బోరున విలపించారు. పొలాన్ని ఎస్ఐ పరిశీలించారు. రుద్రవరం గ్రామానికి చెందిన ఇద్దరిపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రహ్లాద వరద స్వామికి గ్రామోత్సవం

ఆళ్లగడ్డ, జనవరి 3: అహోబిలంలో ప్రహ్లాద వరద స్వామికి అర్చకులు బుధవారం గ్రామోత్సవం నిర్వహించారు. అహోబిలంలో జరుగుతున్న ధనుర్మాస పూజల్లో భాగంగా ఉత్సవమూర్తులైన ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి, గోదాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.

పైసలిస్తేనే పొలం ఆన్‌లైన్

డబ్బు డిమాండ్.. రైతు గగ్గోలు

హొళగుంద, జనవరి 3: హొళగుంద మండలం గజ్జెహళ్లి గ్రామానికి చెందిన కొత్తింటి రామలక్ష్మి అనే మహిళా రైతు అనుభవంలో 393 సర్వే నెంబరులో 3.35 ఎకరాల పొలం ఉంది. అందులో 1.47 ఎకరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. రీ సర్వే చేసి ఆన్‌లైన్ నమోదు చేయాల్సిందిగా సదరు రైతు కుమారుడు భీమేష్ సర్వేయర్ శ్రీనివాసులును కోరాడు. అయితే అదే గ్రామానికి చెందిన తలారి వీరేష్ అనారోగ్యానికి గురి కావడంతో అతడి స్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆయన కుమారుడు రామలింగ మిగులు భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించేందుకు రూ.20 వేలు అడిగాడు. ఈ విషయం బయటకు పొక్కడంతో అప్రమత్తమైన సదరు సర్వేయర్ సర్ది చెప్పుకునేందుకు అవస్థలు పడుతున్నట్లు తెలుస్తోంది. మండల సర్వేయర్ శ్రీనివాసులును వివరణ కోరగా రైతులు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వరాదని, ఈ విషయంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని అ న్నారు.

యువకుడి ఆత్మహత్య

ఉయ్యాలవాడ, జనవరి 3: మండలంలోని గోవిందపల్లె గ్రామానికి చెందిన బాల ఓబయ్య(28) ఆత్మహత్య చేసుకున్నాడు. బాలఓబయ్య డిసెంబరు 26వ తేదీన ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గుర్తించి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరించి అక్కడ చికిత్స అందించారు. అక్కడ కోలుకోలేక మృతి చెందాడు. తల్లిదండ్రులు మృతి చెందడంతో ఓబయ్య అన్నా వదినల వద్ద ఉంటున్నాడు. మృతుడి వదిన పెద్దక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

అహోబిలంలో హుండీల లెక్కింపు

ఆళ్లగడ్డ, జనవరి 3: అహోబిలం దేవస్థానంలోని హుండీలను బుధవారం లెక్కించినట్లు ఆలయ అధికారులు చెప్పారు. ఎగువ అహోబిలం హుండీని లెక్కించగా రూ.53.51 లక్షలు, దిగువ అహోబిలం హుండీని లెక్కించగా రూ.25.48 లక్షలు, పావన క్షేత్రం హుండీని లెక్కించగా రూ.4.52 లక్షలు కానుకల రూపంలో భక్తులు సమర్పించుకున్నారని చెప్పారు.

ఇంటి స్థలం ఇవ్వలేదని నిలదీత



సమస్యను మున్సిపల్ కమిషనర్‌కు వివరిస్తున్న వృద్ధురాలు

ఎమ్మిగనూరు, జనవరి 3: పట్టణంలోని కుర్ని కమ్యూనిటీ హాలులో బుధవారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, కొత్తగా ఇన్‌చార్జిగా నియమితులైన మాచాని వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్టా రంగయ్యతోపాటు పలువురు కౌన్సిలర్లు హాజరయ్యారు. సమావేశంలో మాచాని వెంకటేష్ మాట్లాడుతుండగా లోకేశ్వరి అనే వృద్ధురాలు తనకు స్థలం, ఇల్లు మంజూరు కాలేదని, ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని నిలదీసింది. కంగుతిన్న అధికారులు సచివాలయం సిబ్బందికి అమెను వెనక్కి నెట్టాలని సూచించారు. సచివాలయం సిబ్బంది ఆమెను వెనక్కి పంపేందుకు ప్రయత్నించగా ఆమె వెళ్లకపోవటంతో ఆమెకు అడ్డంగా నిలబడ్డారు. అనంతరం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేషప్ప, కాశీం బేగ్, కేశవరెడ్డి, బజారి, మున్సిపల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి

● మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

కర్నూలు(న్యూసిటీ), జనవరి 3: మత్స్యకారులకు అన్ని పార్టీలు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో బుధవారం నిర్వహించారు. బైరెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల్లో అవగాహన ఉన్నవారికి రాజకీయ ప్రాధాన్యత కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. రాయలసీమలో అన్ని పార్టీలు మత్స్యకారులకు ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అఖిల భారత మత్స్యకార సంఘం జాతీయ ఆర్గనైజర్ ఉండవల్లి వెంకటన్న నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఫిషర్‌మెన్ కార్పొరేషన్ మాజీ స్టేట్ డైరెక్టర్ బీఎస్. నవీన్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు టి. పెద్ద వీరేష్, డైరెక్టర్లు మల్లీశ్వరుడు పాల్గొన్నారు.

వలస కూలీ అదృశ్యం

హైదరాబాదులో ఘటన



గోపాల్

కోడుమూరు (రూరల్), జనవరి 3: పొట్ట చేతబట్టుకుని హైదరాబాదు వెళ్లిన వలస కూలీ అదృశ్యమయ్యాడు. మండలంలోని అనుగొండ గ్రామానికి చెందిన బోయ నారాయణ, నాగమద్దమ్మ దంపతుల కుమారుడు గోపాల్ (32) భార్య మౌనికతో కలిసి కొన్నాళ్ల క్రితం హైదరాబాదుకు వలస వెళ్లాడు. గోపాల్ తన అక్క కూతురిని వివాహం చేసుకున్నాడు. హైదరాబాదులో తన బావ బేల్దారి పనులు చేస్తుండటంతో గోపాల్ దంపతులు అక్కడికి వలస వెళ్లాడు. గత ఆదివారం స్వగ్రామం అనుగొండలో పని ఉందని అక్కాబావల దగ్గర తన భార్య మౌనికను వదిలిపెట్టి బయలుదేరాడు. అయితే నాలుగు రోజులు గడిచినా స్వగ్రామం చేరలేదు. గోపాల్ అనుగొండ చేరలేదన్న విషయం తెలుసుకున్న భార్య, అక్క, బావ ఆందోళనకు గురై అక్కడ స్థానిక రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇక్కడ తల్లిదండ్రులు కుమారుడి ఆచూకీ కోసం బంధువుల దగ్గర ఆరా తీశారు. గోపాల్ ఆచూకీ ఎక్కడా దొరకలేదు. కుమారుడి కోసం వృద్ధ తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

కిరాణ దుకాణంలో షార్ట్ సర్క్యూట్

- రూ.3 లక్షల ఆస్తి నష్టం

మంత్రాలయం, జనవరి 3: మండలంలోని సుంకేశ్వరి గ్రామంలో ఈడిగ గోపాల్‌కు చెందిన కిరాణ దుకాణంలో షార్ట్ సర్క్యూట్ జరిగింది. మంగళవారం రాత్రి జరిగింది. అందరూ నిద్రిస్తున్న సమయంలో దుకాణంలో నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో గ్రామస్తులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. మాధవరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ శ్రీనివాసులు సంఘటనా స్థలాన్ని చేరుకొని ఎమ్మిగనూరు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. రూ.3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు. బుధవారం మంచాల సింగిల్ విండో అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి బాధితులను పరామర్శించారు.

నిజామాబాద్ వాసి మృతి

మంత్రాలయం, జనవరి 3: కల్లుదేవకుంట గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తెలంగాణ వాసి గురువారం మృతి చెందాడు. నిజామాబాద్ జిల్లా మద్నూరు మండలం కెరూరు గ్రామానికి చెందిన బకరే ఖుషాల్ (36) విషయం తెలుసుకున్న మంత్రాలయం సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ రాజు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతునికి మతిస్థిమితం లేదని తెలుస్తోంది. బుధవారం అర్ధరాత్రి మంత్రాలయం నుంచి ఎమ్మిగనూరుకు నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని ఢీకొట్టింది. మృతదేహంపైనే అనేక వాహనాలు పోవడంతో మృతదేహం చెల్లాచెదురైంది. ఆధార్ కార్డు ఆధారంగా బంధువులకు సమాచారం ఇచ్చారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్ రాజు తెలిపారు.

టీడీపీలో చేరిక



రజక సంఘం నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న టీజీ భరత్

కర్నూలు(అర్బన్), జనవరి 3: వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి రజకులు చేరారు. బుధవారం నగరంలోని మౌర్యఇన్ హోటల్‌లో సిటీ రజక యూత్ అధ్యక్షుడు సూర్యనారాయణ, ఇతర సభ్యులు టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్ సమక్షంలో పార్టీలో చేరారు. టీజీ భరత్ మాట్లాడుతూ రజకుల సంక్షేమానికి టీడీపీ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బాలరాజు, మధుబాబు, రఘువరన్, భరత్, మదు కుమార్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 3: కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించే ఓటర్ల జాబితా సవరణ జరుగుతుందని కలెక్టర్ జి.సృజన తెలిపారు. బుధవారం కలెక్టరేట్ మీని కాన్ఫరెన్స్ హాలులో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే నిర్దేశించిన ఫారంలో దరఖాస్తు చేసుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. ఓటు వేయడానికి పోలింగ్ స్టేషన్‌కు రాలేని పరిస్థితిలో ఉన్న 80 సంవత్సరాలు పై బడిన వృద్ధులు, 60 శాతం పైన శరీరక వికలాంగత్వం ఉన్న వారికి ఇంటి వద్దే ఓటు హక్కు కల్పించేందుకు ఏర్పాట్లు కల్పిస్తున్నామని, ఇంటి దగ్గరే ఓట్లు వేస్తామని ఒకసారి అప్లై చేసుకున్న తర్వాత తిరిగి పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేసే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మధుసూదన్ రావు, ఎన్నికల సెల్ సూపరిటెండెంట్ మురళి, టీడీపీ తరఫున ఎల్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

ఆ సర్వేను నెలలోపు పూర్తి చేయండి

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 3: అటవీ భూముల అక్రమణలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న జాయింట్ సర్వేను మండల సర్వేయర్లతో ఈనెల లోపు పూర్తిచే సే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు వీలుగా అటవీ శాఖ, సచివాలయం సిబ్బంది సమన్వయంతో పని చేసి సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

సి.బెళగల్, జనవరి 3: ఖరీఫ్‌లో కంది పంట సాగు చేసిన రైతులు ఆర్‌బీకేల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్‌కుమార్ సూచిం చారు. బుధవారం పోలకల్లు గ్రామంలో ఆయన రైతులతో మాట్లాడుతూ కంది పంటను సాగు చేసిన రైతుల వివరాలను వ్యవసాయ అసిస్టెంట్లు సేకరించా లన్నారు. ఏవో వెంట ఎంపీఈవోలు వెంకటేశ్వర్లు, సిద్దు రైతులు ఉన్నారు.

సంక్షేమ పథకాలను వినియోగించుకోండి

ఓర్వకల్లు, జనవరి 3: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కోరారు. బుధవారం ఓర్వకల్లులోని పొదుపు లక్ష్మీ ప్రాంగణంలో వైఎస్సార్ పించన్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పించన్లు పంపిణీ చేశారు. కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకరరెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జడ్పీటీసీ రఘునాథ్‌గౌడు, ఎంపీడీవో శివనాగప్రసాద్ పాల్గొన్నారు.

'బొజ్జా అరెస్టు అన్యాయం'

కర్నూలు(కల్చరల్), జనవరి 3: రాయలసీమ సాగునీటి సాధనా సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డిని అరెస్టు చేయడం అన్యాయమని గాడిచర్ల ఫౌండేషన్ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజికవేత్త చంద్రశేఖర కల్కూర ఒక ప్రకటనలో ఖండించారు. రాయలసీమకు నీళ్ల తరతరాలుగా ప్రభుత్వాలు ఇస్తు న్న హామీలని అన్నారు. బొజ్జా వెనుక మొత్తం రాయలసీమ ప్రజానీకం ఉందనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించరాదని అన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సి.బెళగల్, జనవరి 3: మండలంలోని గుండ్రేవుల, పోలకల్లు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన గదులను ఎస్‌ఐ మన్మథవిజయ్ బుధవారం పరిశీలించారు. ఆయన వెంట పోలింగ్, రెవిన్యూ అధికారులు ఉన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలి



దండగేరిలో చెత్తను చూపిస్తున్న కార్పొరేటర్ పరమేష్

కర్నూలు (న్యూసిటీ), జనవరి 3: క్లాప్ ఆటో డ్రైవర్ల పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలని 8వ వార్డు టీడీపీ కార్పొరేటర్ కురువ పరమేష్ డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా డ్రైవర్లు సమ్మె చేస్తుండటంతో బుధవారం దండగేరిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ డ్రైవర్లు సమ్మెలోకి వెళ్లడంతో చెత్తను సేకరించడంలో సిబ్బంది అలసత్వం వహి స్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు కూడా సమ్మెలోకి వెళ్ల డంతో నగరంలో చెత్తను తొలగించే కార్మికులు కరువయ్యారన్నారు.

● క్లాప్ ఆటో డ్రైవర్లకు జీతాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న రెడ్డి ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇరిగినేని పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. పాత నగరంలో పర్యటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు సమ్మె చేస్తుండటంతో నగరంలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోవడంతో దుర్వాసన వస్తుందన్నారు. సభ్యులు ఎస్.నౌషద్, ఈశ్వర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీరాముని అక్షింతలు పంపిణీ

కర్నూలు(కల్చరల్), జనవరి 3: అయోధ్యలోని శ్రీరాముని చెంత పూజలు అందుకున్న అక్షింతలను వీహెచ్‌పీ నాయకులు ప్రజా ప్రతినిధులకు అందజేశారు. బుధవారం టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్‌కు మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షు డు నందిరెడ్డి సాయిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాముని అక్షింతలు, అయోధ్య చిత్రపటం, రామాలయ నిర్మాణ కరపత్రాన్ని అందజేశారు. అలాగే కర్నూలు ఎంపీ డాక్టర్ ఎస్ సం జీవ్‌కుమార్‌కి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఆయన సతీమణి కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ఎస్వీ విజయమనోహరికి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్, డీవీఆర్ హోటల్ అధినేత డి.వెంకటేశ్వర రెడ్డిలకు వీటిని పంపిణీ చేశారు.

ఓర్వకల్లు: మండలంలోని పూడిచర్ల గ్రామంలో రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు అయోధ్య అధ్వర్యంలో శ్రీరాముని అక్షింతలు ఇంటింటికీ వెళ్లి పంపిణి చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

7న నగర స్థాయి రగ్బీ పోటీలు

కర్నూలు(కల్చరల్), జనవరి 3: నగర స్థాయి రగ్బీ పోటీలు ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు జిల్లా రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుడిపల్లి సురేందర్, రామాంజినేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ లైటన్ అగ్రి కల్చరల్ కళాశాల సౌజన్యంతో నగరంలోని కోల్స్ కలాశాల క్రీడా మైదానంలో అండర్-14 బాలబాలికల విభాగంలో, అలాగే పురుషులు, మహిళల విభాగంలో ఈ పోటీలు ఉంటాయన్నారు.

అంగన్‌వాడీల అరెస్టు



కోడుమూరులో పోలీసులతో వాగ్వాదం చేస్తున్న అంగన్‌వాడీలు

కోడుమూరు, జనవరి 3: కర్నూలు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న అంగన్‌వాడీలను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆలూరు, పత్తికొండ, దేవనకొండ, కోసిగి, ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం నుంచి కోడుమూరు మీదుగా కర్నూలు వైపు వెళ్తున్న ప్రతి బస్సులు పోలీసులు తనిఖీ చేశారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న అంగన్‌వాడీలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు, అంగన్‌వాడీల మధ్య వాగ్వాదం చోటు చేసుకొంది. పోలీసులు అక్ర మంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ స్థానిక సీఐటీయూ నాయకులు గఫూర్ మియా ఆధ్వర్యంలో స్థానిక కోట్ల సర్కిల్లో అంగన్‌వాడీలు రాస్తారోకో చేశారు. దీంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడటంతో అంగన్‌వాడీలను స్టేషన్‌కు తరలించారు.

గూడూరు: కర్నూలు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న అంగన్‌వాడీలను, సీఐటీయూ నాయకులను బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేయించిందని, ఈ ప్రభుత్వానికి అంగన్‌వాడీల భయం పుట్టుకొచ్చిందని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె మోహన్ అన్నారు. ఈవిషయాన్ని తెలుసుకోన్న సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె మోహన్ ఎస్‌ఐ పీరయ్యతో మాట్లాడారు. కలెక్టరేట్ ముందు ధర్నా సమయం ముగిసిన తర్వాత అంగన్‌వాడీలను పోలీసులు విడిచి పెట్టారు. అంతకు ముందు సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె మోహన్‌కు కలెక్టరేట్ ధర్నాకు వెళ్లరాదని ఎస్‌ఐ పీరయ్య నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె మోహన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్మికులు గత 23 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బుదవారం కర్నూలు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న అంగన్‌వాడీలను, సీఐటీయూ నాయకులను పోలీసులతో అరెస్ట్ చేయించడం సిగ్గుచేటన్నారు.



గూడూరులో..

మున్నాళ్ల ముచ్చట

» తాత్కాలికంగా చిన్నపార్కు మూసివేత
» వెనుదిరిగిన సందర్శకులు



పార్కు మూసివేయడంతో వెనుదిరిగి వెళ్తున్న సందర్శకులు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 3: నగరం నడిబొడ్డున ఆర్భాటంగా ప్రారంభించిన పొట్టిశ్రీరాములు చిల్డ్రన్స్ పార్కును తాత్కాలికంగా మూసివేశారు. పార్కును సందర్శించేందుకు వచ్చిన సందర్శకులకు నిరాశ మిగిలింది. సుమారు రూ.1.20 కోట్లతో ఆధునికీకరించిన పార్కులు గత డిసెంబరు 29న అట్టహాసంగా నగర మేయర్ బీవై రామయ్య, పాణ్యం, కర్నూలు ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎంఏ హఫీజ్‌ఖాన్, కమిషనర్ ఎ.భార్గవతేజతో పాటు పలువురు కార్పొరేటర్లు ప్రారంభించారు. కేవలం రెండు రోజుల పాటు సందర్శకులను అనుమతించి మూసివే యడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఒక్క రోజు ముందు సమాచారం ఇవ్వకుండా ఎలా బంద్ చేస్తారని నగర వాసులు ప్రశ్నిస్తున్నారు. నగరం నలుమూలల నుంచి పిల్లాపాపలతో ఉత్సాహంగా పార్కును వీక్షించేందుకు వచ్చిన వారు పార్కు గేట్లు మూసిఉండడం చూసి తీవ్ర నిరాశకు లోనయ్యారు. 'ఎంతో దూరం నుంచి వచ్చాం. కనీసం ప్రకటన కూడా ఇవ్వకుండా ఇలా గేట్లు మూసి వేస్తే ఎలా.. ఇదంతా మూన్నాళ్ల ముచ్చటేనా' అంటూ నిలదీశారు. ఈ నెల 11న తిరిగి ప్రారంభించే విధంగా పార్కు గేటుకు ఓ నోటీసును అతికించారు. ఈ విషయంపై కార్పొరేషన్ అధికారులను వివరణ కోరగా రెండు రోజులుగా సందర్శకులు ఎక్కువ కావడంతో పార్కులోని పచ్చద నం పాడైపోతుందని, పార్కు నిర్వాహకులు దీనిపై దృష్టి సారించకపో వడంతో మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. పార్కులో ఒక్కో చోట ఓ పర్యవేక్షకుడిని నియమించుకుంటేనే పార్కును యథా విధిగా కొనసాగించాలని కమిషనర్ నిర్వాహకులను ఆదేశించినట్లు తెలుస్తోంది.

కార్మికులు సమస్యలు పరిష్కరించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 3: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్క రించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు బుధవారం పారిశుధ్య విభాగంలోని 108 లోడర్స్, కేర్ టేకర్స్ ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అద్వర్యంలో సమ్మెకు దిగారు. పాతబస్టాండు అంబేడ్కర్ విగ్రహం నుంచి ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మునెప్ప మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, టైం స్కేల్ వర్కర్లు, కాంట్రాక్టు వర్కర్లను రెగ్యులర్ చేయాలని, పెండింగ్ డీఏను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి చంద్రశేఖర్, మాణిక్యం, సామేలు, ప్రేమ్‌రాజు, సాయి పాల్గొన్నారు.

అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని మాండ్రకు వినతి



మాండ్ర శివానందరెడ్డికి విన్నవిస్తున్న యాదవసంఘం నాయకులు

కల్లూరు, జనవరి 3: నందికొట్కూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కొప్పుల లావణ్య అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని యాదవ సంఘం నాయకులు నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డిని బుధవారం కలిసి విన్నవించారు. నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలానికి చెందిన కొప్పుల లావణ్య ప్రస్తుతం కర్నూలులో బ్యాంక్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. ఆమె భర్త ప్రభాకర్‌యాదవ్ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఆయనతో పాటు యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయ్యన్నయాదవ్, ఆదర్శ విద్యాసంస్థల అధినేత తిమ్మయ్య, శ్రీరాం, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, విజయ్ తదితరులు మాండ్ర శివానందరెడ్డితో పాటు గౌరు వెంకటరెడ్డిని కలిశారు. కొప్పుల లావణ్య అభ్యర్థిత్వాన్ని బలపరచాలని వారిని కోరారు.

ఘనంగా కర్నూలు ఎంపీ జన్మదినం

కర్నూలు(న్యూసిటీ), జనవరి 3: నగరంలో కర్నూలు పార్లమెంటు సభ్యుడు డాక్టర్ సంజీవ్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం అశోక్‌నగర్‌లోని ఎంపీ కార్యాలయంలో జిల్లా అధికారులు, కులసంఘాలు, వైసీపీ నాయకులు ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు.

బంకుల తొలగింపునకు రంగం సిద్ధం

సి.బెళగల్, జనవరి 3: మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేసిన బంకులను తొలగింపునకు అధికారులు రంగం సిద్ధం చేశారు. కొత్త బస్టాండు నుంచి జడ్పీ ఉన్నత పాఠశాల వరకు వైసీపీ నాయకులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని బంకులను ఏర్పాటు చేసి బాడుగలకు ఇస్తున్నారని టీడీపీ నాయకులు మంగళవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు, సర్పంచ్ పాండురంగన్న బంకులను తొలగించాలని బుధవారం యాజమానులకు నోటీసులు జారీ చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గూడూరు జనవరి 3: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె మోహన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. గూడూరులో మున్సిపల్ కార్మి కులు చేపట్టిన సమ్మె 9వ రోజుకు చేరుకోంది. ఈ సందర్భంగా సీఐటీ యూ డివిజన్ కార్యదర్శి జె మోహన్, మున్సిపల్ కార్మిక నాయకులు శాంతన్న, మనోహరమ్మ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్న వించుకున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. గ్రేసమ్మ, లక్ష్మీదేవి, వెంకటేశ్వరమ్మ, సూర్యశేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

కర్నూలు(రూరల్), జనవరి 3: ఆరులైన్ల రహదారి నిర్మాణం కోసం భూ ములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధ వారం బాధిత రైతులతో కలిసి ఆయన కర్నూలు రూరల్ మండలం డిప్యూటీ తహసీల్దార్ సహెరాభానుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రైతుల భూములు ఆన్‌లైన్‌లో లేవని, సర్వే నెంబర్లు తప్పుల తడకన నమోదు చేశారని వాటిన్నింటిని సరి చేసి ఆన్‌లైన్‌లో బాధిత రైతుల భూములను ఎంట్రీ చేసి వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

క్లాప్ ఆటో డ్రైవర్ల అర్ధనగ్న ప్రదర్శన

కర్నూలు(న్యూసిటీ), జనవరి 3: గత 18 రోజులుగా తమ సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లు బుధవారం వినూత్నం గా కార్పొరేషన్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర అధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ రెడ్డి ఏజెన్సీ, వైసీపీ ప్రభుత్వం, అధికారులకు కనువిప్పు కలిగేలా డ్రైవర్లు సమ్మె చేస్తు న్నా చలనం కలగడం లేదని విమర్శించారు. కార్మికుల సమస్యలు పరిష్క రించకుంటే పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్‌దేశాయ్, కుమార్, విజయ్, డ్రైవర్లు మోహన్, చంద్రశేఖర్, శివయ్య పాల్గొన్నారు.

టీడీపీతోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం

● ప్రభుత్వ ఇంటలిజెన్స్ సర్వేలో టీడీపీకి 145 సీట్లు
● పాణ్యం ముస్లింల ఆత్మీయ సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ.షరీఫ్
● హాజరైన టీడీపీ నేతలు మాండ్ర, గౌరు దంపతులు

కల్లూరు, జనవరి 3: ముస్లిం, మైనారిటీల సంక్షేమాన్ని కాంక్షించేది టీడీపీ మాత్రమేనని శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ.షరీఫ్, ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్ మౌలానా అన్నారు. బుధవారం కల్లూరులోని సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్లో పాణ్యం టీడీపీ ఇన్‌చార్జ్ గౌరుచరిత ఆధ్వర్యంలో చేపట్టిన ముస్లిం, మైనార్టీల ఆత్మీయ సదస్సుకు ఎంఏ.షరీఫ్, మాండ్రశివానందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన సైకో జగన్‌కు రాష్ట్రంలో నియంతృత్వ ధోరణిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో దాదాపు 50కి పైగా నియోజకవర్గాల్లో ముస్లింల ప్రాబల్యం ఉందని, ముస్లింలను ఓటుబ్యాంకుగా చూస్తున్న వైసీపీని బంగాళాఖాతంలో కలపాలన్నారు. నంద్యాల టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర, రాష్ట్ర అధ్యక్షుడు ముస్తాక్‌మౌలానా మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి తప్ప వైసీపీ చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో పాణ్యం పరిశీలకుడు అత్తర్ ,చాంద్‌భాషా, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, తెలుగు మహిళా నంద్యాల, కర్నూలు అధ్యక్షురాలు పార్వతమ్మ, ముంతాజ్‌బేగం, ఎస్.ఫిరోజ్ ముస్లిం, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పాణ్యం ముస్లిం,మైనార్టీ ఆత్మీయ సదస్సులో దిశానిర్దేశం చేస్తున్న శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ.షరీఫ్

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

కర్నూలు(కల్చరల్), జనవరి 3: సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని వెంకటరమణ కాలనీ మొదటి లైన్‌లోగల నైస్ కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు రాయపాటి నాగలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

● సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి, ఫాతిమా షేక్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ వీవీ సుబ్రహ్మణ్యకుమార్, వైస్ ప్రిన్సిపాల్ బీఆర్ ప్రసాదరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

● మహిళా ప్రగతికి విద్యనే సోపానమని విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ నాగమ్మ అన్నారు. బుధవారం నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే, ఫాతిమాషేక్‌ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నాగమ్మ పూలే, వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, సిల్వర్ జూబ్లీ కళాశాల అధ్యాపకురాళ్లు పార్వతీ, అక్తర్ బాను, సంజాచర జాతుల ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రుద్రాక్షల ఇందిరాదేవి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సబీహా హాజరయ్యారు. కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ నాయకులు నక్కలమిట్ట శ్రీనివాసులు, ఖదీరుల్లా, శేషఫణి పాల్గొన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యా యులు ఆఫ్రీన్, హైమవతి, నిర్మల, సువర్ణలను అతిథులు సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.

● జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి గ్రంథాలయ డిప్యూటీ లైబ్రేరియన్ వి. పెద్దక్క పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో లైబ్రేయిన్లు వజ్రాల గోవిందరెడ్డి, ఎస్ బాషా, ఉద్యోగులు పాల్గొన్నారు.

కర్నూలు(న్యూసిటీ): సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి పూలే అని ఆంధ్రప్రదేశ్ రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సి.గురుశే ఖర్ అన్నారు. పూలే 193వ జయంతిని పురస్కరించుకుని బుధవారం కార్మిక కర్షక భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సి.శేషాద్రి, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాఘ వేంద్ర, సీహెచ్.శ్రీనివాసులు, సి.జయమ్మ, శేఖర్‌బాబు పాల్గొన్నారు.

● కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్వర్యంలో జొహరాపురంలోని షద్రక్ నగర్‌లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ ఆనంద్‌బాబు, నాయకులు వేణమ్మ, విజయకుమారి, మౌలాలి, కృష్ణ పాల్గొన్నారు.

● వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘ నంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోసు, పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయ ఆచారి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కేదార్‌నాథ్ మాదరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఓర్వకల్లు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్పీటీసీ రంగనాథ్ గౌడ్, గ్రామ పెద్ద చంద్రశేఖర్ రెడ్డి, ఐహెచ్‌ఆర్‌సీ రాష్ట్ర అధ్యక్షురాలు అనిషా పాషా, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ పాల్గొన్నారు.



ఓర్వకల్లులో..



సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు



సిల్వర్ జూబ్లీ కళాశాలలో..



నివాళి అర్పిస్తున్న రాయపాటి శ్రీనివాస్, విద్యార్థినులు

అంగన్‌వాడీలపై నిర్బంధం

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు: ఐద్వా

ఆలూరు, జనవరి 3: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి కర్నూలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఉదయం నుంచి బస్టాండ్ వద్ద కర్నూలు వెళ్లే వారిని గుర్తించి దింపివేస్తున్నారు. దీంతో అక్కడే కూర్చొని ప్రభుత్వ తీరుకు నిరసన తెలిపారు. వారందరిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల అధ్యక్షులు శేఖన్ బీ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న ఈ చర్యను పిరికిపంద చర్యగా అభివర్ణించారు. అక్రమ అరెస్టులు చేయడం, ధర్నాలు, ఆందోళనలో పాల్గొనకుండా ముందస్తు నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు.

ఆదోని: అంగన్‌వాడీలపై పోలీసుల నిర్బంధం ఆపాలని జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, వరలక్ష్మి, సరోజ, జానకి అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని బుధవారం కర్నూలు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న అంగన్‌వాడీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు వీరేష్, తిప్పన్న, రామాంజనేయులు, పద్మ, రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, శారద, ఈరమ్మ పాల్గొన్నారు.

పత్తికొండ: అంగన్‌వాడీల చలోకలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. 23రోజులుగా సమ్మెచేస్తున్నా తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 26న కలెక్టర్ కార్యాలయాలముట్టడికి సీఐటీయూ, ఏఐటీయూసీ పిలుపునిచ్చాయి. దీంతో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముట్టడికి వెళ్లకుండా పోలీసులు నాయకులకు ముందస్తునోటీసులు జారీచేశారు. బుధవారం తెల్లవారుజాము నుంచే పత్తికొండ శివారు కర్నూలు రహదారిలో పోలీసులు వాహనాల తనిఖీలుచేసి అంగన్‌వాడీలు కర్నూలు వెళ్లకుండా కట్టుదిట్టం చేశారు. ఆర్టీసీ బస్సులో వెళ్తున్న పది మంది అంగన్‌వాడీ వర్కర్లను బస్సుల నుంచి దింపి ఆటోలో స్టేషన్‌కు తరలించారు. కలెక్టరేట్ ముట్టడి ముందస్తు చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని సీఐ మురళీ మోహన్ తెలిపారు.

వెల్దుర్తి: అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో కర్నూలులో నిర్వహించ తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని వెల్దుర్తి పట్టణంలో ఉన్న అంగన్‌వాడీలు వరలక్ష్మి, రేణుక, సెమీనా, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మాధవస్వామి ఇళ్లకు పోలీసులు ఉదయాన్నే వెళ్లి గృహ నిర్బంధాలు చేశారు. న్యాయమైన హక్కుల సాధనకు పాటుపడుతుంటే అక్రమంగా నిర్బంధించడం సరికాదని అంగన్‌వాడీ వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు.


దేవనకొండ: కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న అంగన్‌వాడీలను దేవనకొండ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఆలూరు, ఆస్పరి ,దేవనకొండ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు కర్నూలుకు వెళ్తుండగా అడ్డుకోవడంతో వారు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

ఆస్పరి: అంగన్‌వాడీ కార్యకర్తలను అరెస్టు చేయడం దుర్మార్గమని సీఐటీయూ నాయకులు పీ. హనుమంతు, ఎస్ఎఫ్ఐ రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఛలో కలెక్టరేట్‌కు వెళ్తున్న అంగన్‌వాడీలను బుధవారం అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఈరమ్మ, నాగమణి, లేపాక్షి, మస్తాన్‌బీ, రాధమ్మ, ప్రభావతి పాల్గొన్నారు.

గోనెగండ్ల: కర్నూలు కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న అంగన్‌వాడీలను గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి, పోలీసులు అరెస్టు చేశారు. ఎమ్మిగనూరు, పెద్దకడుబూరు, మంత్రాలయం, ఆదోని, కౌతాళం, కోసిగి, గోనెగండ్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు రెండు వాహనాల్లో వెళ్తుండగా, అలాగే బస్సులలో వెళ్తున్న వారిని కూడా అరెస్టు చేశారు. కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్నట్లు సమాచారం రావడంతో గోనెగండ్ల ఎస్సీ కాలనీ దగ్గర పోలీసులు కాపుకాచి వారిని అదుపులోకి తీసుకున్నారు. కొంత మందిని ఎమ్మిగనూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. మరికొంత మందిని గోనెగండ్ల పోలీసు స్టేషన్‌లో మధ్యాహ్నం వరకు అదుపులోకి తీసుకొని అనంతరం వారిని విడుదల చేశారు.

మంత్రాలయం: అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు లావణ్య, భారతి, నాగవేణి, మీనాక్షి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం మంత్రాలయం మండలంలోని రచ్చుమర్రి, సుంకేశ్వరి, చౌళహళ్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీలు కర్నూలుకు వాహనంలో వెళ్తుండగా గోనెగండ్ల పోలీసులు అడ్డుకొని మంత్రాలయం పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. కలెక్టరేట్ ముట్టడికి వెళ్లొద్దని నోటీసులు ఇచ్చినా ఎలా వెళ్తారని మంత్రాలయం సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ రాజు హెచ్చరించారు. తమకు నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్టులు చేస్తారని అంగన్‌వాడీలు మండిపడ్డారు. కార్యక్రమంలో అయ్యమ్మ, భాగ్యమ్మ, శాంతమ్మ, ధనలక్ష్మి, మాణిక్యమ్మ పాల్గొన్నారు.


మంత్రాలయంలో..


గోనెగండ్లలో అంగన్‌వాడీలను లారీలో పోలీస్ స్టేషన్‌కు తరలింపు


ఆస్పరి పోలీసు స్టేషన్‌లో అంగన్‌వాడీలు


ఆదోనిలో..


పత్తికొండ శివారులో ఆటోలను తనిఖీ చేస్తున్న పోలీసులు


ఆలూరు శివారులో బస్సు ముందు కూర్చొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

హామీల అమలులో జగన్ విఫలం

» టీడీపీ పత్తికొండ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు


జగన్ హామీలు విఫలం ఆధారాల పుస్తకాన్ని విడుదల చేస్తున్న కేఈ శ్యాంబాబు

పత్తికొండ, జనవరి 3: ఎన్నికల హామీలు నెరవేర్చడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 85 శాతం విఫలం అయ్యారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆధారాలతో కూడి ముద్రించిన పుస్తకాన్ని బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి మేనిఫెస్టో తనకు బైబిల్, ఖురాన్, భగవద్గీతలతో సమానమని ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసి గద్దెనెక్కారని విమర్శించారు. నవరత్నాలు, మేనిఫెస్టో కింద మొత్తం 199 హామీలను ఇచ్చారని, అందులో కేవలం 15 శాతం హామీలు మాత్రమే అమలు చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోనూ ఎన్నో హామీలిచ్చి అమలుచేయలేదని గుర్తుచేశారు. అధికారులకు ఒకచోటు నుంచి మరో చోటికి బదిలీ కావడం సహజమని, అయితే రాజకీయ చరిత్రలోనే మొదటిసారి ఒక ప్రాంత ప్రజాప్రతినిధిని మరోచోటికి బదిలీచేస్తున్న ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ఒక ఇంటి ముందు చెత్త మరో ఇంటి ముందువేస్తే అది బంగారం అవుతుందా జగన్‌మోహన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేలను మార్చి మళ్లీ ప్రజలను మోసం చేయాలని జగన్ కుయుక్తులు పన్నుతున్నారని ఈసారి ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్నే మర్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

ఘనంగా దేవర


దేవర ఉత్సవాల్లో పాల్గొన్న తిక్కారెడ్డి

కౌతాళం, జనవరి 3: మండలంలో బుధవారం గ్రామ దేవతల దేవర ఉత్సవాలు కన్నుల పండుగ కొనసాగాయి. కాత్రికి, నదిచాగి, మరళి పొదలకుంటలో మారికాంబదేవి దేవర, గోతులదొడ్డిలో దుర్గాదేవి దేవరను ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ఉదయం నుంచే మహిళలు కలశాలు, కుంబాలతో అమ్మవార్లకు నైవేద్యాలను సమర్పించారు. కాత్రికిలో మాత్రం సాయంత్రం అమ్మవారికి కుంబాలతో నైవేద్యం సమర్పించారు.

అమ్మవార్లను దర్శించుకున్న తిక్కారెడ్డి: మండలంలోని పొదలకుంట, కాత్రికి గ్రామ దేవతలు మారికాంబదేవతలను టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి తిక్కారెడ్డి మండల టీడీపీ నాయకులతో కలసి దర్శించుకున్నారు. గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ చంద్ర, మాజీ ఎంపీటీసీ మారెప్ప తిక్కారెడ్డిని సన్మానించారు. అంతకు ముందు తిక్కారెడ్డి ఉరుకుంద ఈరన్న స్వామిని దర్శించుకున్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నబసప్ప, మంత్రాలయం మండల కన్వీనర్ పన్నాగ వెంకటేశులు స్వామి, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతిరాజు, కోట్రేష్‌గౌడ్, టిప్పుసుల్తాన్, మాధవరం కృష్ణమోహన్‌రెడ్డి, నాయ కులు కురుగోడు, బాపురం వెంకటరెడ్డి ఐటీడీపీ నాయకులు మంజునాథలు ఉన్నారు.

అచ్చెన్నాయుడిని కలిసిన టీడీపీ నాయకుడు


అచ్చెన్నాయుడితో మాట్లాడుతున్న లోకనాథ్

పత్తికొండ, జనవరి 3: టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడిని పత్తికొండకు చెందిన తెలుగు యువత అధికార ప్రతినిధి బత్తిని లోకనాథ్ బుధవారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. వచ్చే ఎన్నికలలో పత్తికొండలో టీడీపీ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. అలాగే జిల్లాలో అధికంగా ఉన్న కురువ సామాజిక వర్గానికి రాజకీయభద్రత కల్పించాలని కోరినట్లు పేర్కొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె



ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

ఆదోని టౌన్, జనవరి 3: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మెలోకి వెళ్లారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి వీధులలో అంబేడ్కర్ విగ్రహం వరకు ఊరేగింపు నిర్వహించారు. పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికుల వ్యవస్థను రద్దు చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం హామీల అమలును మరిచిపోయారని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వెంకన్న, భీమేష్, జిల్లా సమితి సభ్యుడు షేక్షావలి, సీపీఐ నాయకులు సుదర్శన్, కల్లుబావి రాజు, మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జయరాజ్, జాన్ బాబు, శేఖన్న, శాంత పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి

ఆదోని, జనవరి 3: తెలుగుదేశం పార్టీతోనే బీసీలు అభివృద్ధి చెందుతారని ఫుడ్ కమిషన్ మాజీ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. బుధవారం మహాయోగి లక్ష్మమ్మ నగర్‌లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, మురళి, ముస్లిం మైనారిటీ నాయకుడు సాధిక్ వలి, భరత్ కుమార్, చిరంజీవి, నరసింహ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి

ఆదోని, జనవరి 3: మైనారిటీ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఎం.తాహేర్ వలి, నాయకులు చిరుతరాజు కోరారు. బుధవారం పట్టణంలోని మైనారిటీ కాలనీ వెళ్లి అక్కడ ప్రజల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ కాలనీ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మంతేష్, జయరాం, శాంతా, రమేష్, గోపాల్, ప్రకాష్, వీరేష్, గోవిందు, హనుమంతు పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో ట్యాబ్‌ల ద్వారా పరీక్షలు

పెద్దకడుబూరు, జనవరి 3: రాబోయే రోజుల్లో విద్యార్థులు ట్యాబ్‌ల ద్వారా పరీక్షలు రాయాల్సి ఉంటుందని డీఈవో రంగారెడ్డి అన్నారు. బుధవారం పెద్దకడబూరులోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్యాబ్ బేస్డ్ పరీక్షలపై పెద్దకడబూరులోని కేజీబీవీ, హొళగుంద, ఎమ్మిగనూరులోని గర్ల్స్, గోనెగండ్ల ఉన్నత పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశామన్నారు. ఇప్పటికే ట్యాబ్ బేస్డ్ పరీక్షలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. పదో తరగతిలో ఉత్తీర్ణత పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంఈఓలు రాంమూర్తి, సువర్ణ సునియంలను ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి ధన్‌రాజ్, కేజీబీవీ ప్రిన్సిపాల్ రుక్సాన పర్వీన్, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ రంగన్నలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 3: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎస్కే యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ శివకిషోర్, సిల్వర్ జూబ్లీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కళ్యాణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో రాయలసీమ యూనివర్సిటీ క్రికెట్ జట్ల ఎంపిక జరిగింది. జిల్లాలోని ఆయా కళాశాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీ మోహన్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల పీడీలు కంబిరెడ్డి, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు మంత్రాలయం విద్యార్థి

మంత్రాలయం, జనవరి 3: మంత్రాలయం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నది కైరవాడికి చెందిన ఎం.నాగేష్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం హంపయ్య, ఫిజికల్ డైరెక్టర్లు నరసింహరాజు, బసవరాజు తెలిపారు. బుధవారం నాగేష్‌కు మెమెంటోను అందజేశారు. అండర్-17 లో రాష్ట్ర స్థాయిలో ఈనెల 7,8,9, తేదీల్లో జరిగే పోటోల్లో పాల్గొంటాడని తెలిపారు. విద్యార్థిని హెచ్ఎం, పీడీలు, ఉపాధ్యాయలు అభినందించారు. కార్యక్రమంలో విఠోభరావు, గోపాల్, చంద్రశేఖర్, రామన్న, ఈరన్న, నాగరాజు నాయక్, వీరేష్ రావు, నాగభూషణం పాల్గొన్నారు.

బొజ్జాను విడుదల చేయాలి

ఆదోని టౌన్, జనవరి 3: రాయలసీమ ఉద్యమ నాయకుడు బొజ్జ దశరథ రామిరెడ్డిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఆయనను వెంటనే విడుదల చేయాలని రాయలసీమ కో-ఆర్డినేషన్ కమిటీ నాయకులు పెద్దహరి వాణం ఆదినారాయణ, ఏసీ శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మనవహక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు యూజీ శ్రీనివాసులు, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు తిరుమలేష్, బీసీ సంఘం నాయకుడు కన్నె జగదీష్ పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

ఆలూరు, జనవరి 3: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై బుధవారం ఆలూరు తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లికార్జున అవగాహన కల్పించారు. తహసీల్దార్ రామాంజనేయులు, ఎన్నికల డీటీ గుండాల నాయక్, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'కార్యకర్తలకు అండగా టీడీపీ'

నందవరం, జనవరి 3: కార్యకర్తలకు టీడీపీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని జగ్గాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త చెన్నప్పను బుధవారం పరామర్శించారు. బీవీ మాట్లాడుతూ వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముగతి ఈరన్నగౌడు, మాజీ ఎంపీటీసీ లక్ష్మీదేవి, గడంగం నరసింహులు, కాశీంవలి, గట్టాల రంగన్న, మల్లేష్, దర్మాపురం గోపాలు, దస్తగిరి, కైరవాడి వీరేష్, బాపురం వెంకట్రాముడు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలి

మంత్రాలయం, జనవరి 3: మండలంలోని 48 పాఠశాలల్లో త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని ఎంఈవో రాఘన్న సూచించారు. బుధవారం మంత్రాలయం పాత జడ్పీ ఉన్నత పాఠశాల భవనంలో మండలంలోని అన్ని పాఠశాలల హెచ్ఎం లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ మండలంలో 89 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన వసతులు కల్పించాలన్నారు.

మద్దికెర: మండలంలోని ఆయా పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని తహసీల్దార్ నాగభూషణం తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వో, వీఆర్‌వోల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు ఉన్నాయో లేదో పరిశీలించి మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో డిప్యూటి తహసీల్దార్ నాగరాజు, వీఆర్వోలు రంగస్వామి రషీద్, వన్నూరప్ప, పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

వెల్దుర్తి, జనవరి 3: గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సమస్యలు పరిష్కరించాలని సంఘం మండల అధ్యక్షుడు అయ్యస్వామి అన్నారు. బుధవారం తహసీల్దార్ శివరాముడును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అయ్యస్వామి మాట్లాడుతూ పే స్కేల్ అమలు చేయాలని, నామినిగా పనిచేస్తున్న వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన డీఏని విడుదల చేయాలని, వీఆర్ఓ ప్రమోషన్లు కల్పించాలనే తదితర డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 5వ తేదీన మంగళగిరిలో శాంతియుత నిరసనలకు వీఆర్ఏలంతా తరలి రావాలని కోరారు. ఉస్మాన్‌బాషా, మద్దయ్య, సయ్యద్‌బీ, పుల్లమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఆదోని రూరల్, జనవరి 3: ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సమాన పనికి సమాన వేతనం అందించాలని మండల విద్యాశాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గళమెత్తారు. బుధవారం వారు ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. సమగ్ర శిక్ష పరిధిలో పని చేస్తున్న తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, విద్యాశాఖలో విలీనం చేయాలని, హెచ్ఆర్‌సి పాలసీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మల్లి కార్జున, నాగవేణి, ఖాజ, రఫీ, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ


గోదామును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

ఆదోని, జనవరి 3: వ్యవసాయేతర భూములకు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ పేర్కొన్నారు. బుధవారం ఆదోని మండలంలోని గోనబావి, మండగిరి, బసాపురం, కల్లుబావి గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం మండలంలోని మండిగిరి గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆదోని పౌరసరఫరాల గోదామును తనిఖీ చేశారు. గోదాములో ఉన్న రేషన్ నిల్వ, రికార్డ్ భద్రత అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆదోని మండలం గోనబావి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, మండిగిరి పంచాయతీలో గ్రామ సచివాలయం, మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, బసాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయరాం రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

వెల్దుర్తి, జనవరి 3: రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన వెల్దుర్తిలో చోటుచేసుకుంది. కర్నూలు రైల్వే ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు సాయంత్రం 4 గంటల సమయంలో ఓకా టూ మధురై వెళుతున్న(09520) సూపర్ ఫాస్టు ఎక్స్‌ప్రెస్ వెల్దుర్తిలో రైల్వే స్టేషన్ దాటి డోన్ రైల్వే గేటు సమీపంలో వెళుతుండగా వెల్దుర్తి పట్టణానికి చెందిన కురువ రాముడు(50) ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందాడు. మృతునికి చెవుడు, మతిస్థిమితం లేని కారణంగా రైలు గేట్లు దాటుతుండగా ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. వెల్దుర్తి స్టేషన్ మాస్టర్ రామాంజనేయులు సమాచారం తెలపడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించామన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆదోని రూరల్, జనవరి 3: కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని ఇస్వీ పోలీసులు అరెస్టు చేశారు. చిన్నహరివాణికి చెందిన ఎరుకల వెంకటేశ్వర్లు ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా మదిరె క్రాస్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి నాలుగు బాక్సుల మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

టైరు పగిలి వాహనం బోల్తా

దేవనకొండ, జనవరి 3 : కర్నూలు -బళ్లారి రహదారిపై గద్దెరాళ్ల స్టేజీ వద్ద కిరాణం సరుకులతో వెళ్తున్న బొలేరో వాహనం టైరు పగిలిపోవడంతో అదుపుతప్పి వాహనం బోల్తా పడింది. నంద్యాల నుంచి పత్తికొండకు కిరాణం సరుకులు తీసుకెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకొంది. ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. రోడ్డుపై సరుకులు చెల్లాచెదురుగా పడటంతో దాదాపు రూ.లక్ష నష్టం వచ్చిన్నట్లు డ్రైవర్ ఆందోళన వ్యక్తం చేశాడు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 3: తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో సావిత్రీబాయి చిత్రపటానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి నాయుడు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో తాలుకా నా యకులు రాముడు, వీరభద్ర, రామాంజనేయులు, మల్లేశ్వరప్ప, డా. సోమశేఖర్, వీరేష్ పాల్గొన్నారు.

హొళగుంద: భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను హొళగుంద జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల పీసీ కమిటీ చైర్మన్ సిద్ధప్ప, బహుజన టైమ్స్ ఎండీ దుర్గాప్రసాద్, మంగయ్య హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. అంతకు ముందు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆలూరు: ఆలూరు మండలం తుంబళబీడు గ్రామంలో సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు నాగరాజు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణరెడ్డి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

పత్తికొండ: సావిత్రీబాయి పూలే 193వ జయంతిని బుధవారం పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బాలికోన్నతపాఠశాలలో విద్యార్థినిలకు పుస్తకాలను పంపిణీచేశారు. ప్రధానోపాధ్యాయురాలు వెంకమ్మను సన్మానించారు. మండల పరిధిలోని జెఎం తండాలో ప్రభుత్వ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమాలు మైత్రిసొసైటీ నిర్వాహకుడు రాంమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కేడీసీసీ మాజీ వైస్‌చైర్మన్ రామచంద్రారెడ్డి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు కళ్యాణిని సన్మానించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర: మహిళలంతా సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈవో రంగస్వామి, ఆపద్బంధవ సేవ సమితి అధ్యక్షుడు చొక్క సునిల్‌కుమార్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ అన్నారు. బుధవారం సావిత్రీ బాయి పూలే 193వ జయంతి సందర్భంగా స్థానిక కేజీబీవీ పాఠశాల విద్యసాయి కళాశాలలో వేడుకలు జరిగాయి.

గోనెగండ్ల: కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం గోనెగండ్లలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే, సావిత్రి బాయి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్, నాయకులు మారేష్, కిష్టన్న, రంగన్న, నరసింహులు, రంగస్వామి, రంగన్న, ఈరన్నగౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు: భారతదేవ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి రూరల్ సీఐ మోహన్ రెడ్డి, సంఘం సొసైటీ నిర్వాహకులు నరసన్నలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే మల్లె గ్రూప్స్ అధినేత మల్లేల ఆల్‌ఫ్రెడ్ రాజు చేతుల మీదుగా పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అలాగే మండల పరిధిలోని మాచుమాన్ దొడ్డి ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. పాఠశాలకు చెందిన చిన్నారులను పూలే వేషధారణలో అలరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయురాలు అపర్ణలతను తోటి ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో శాంతిరాజు, వీరేష్ రాజు, మునిస్వామిలు పాల్గొన్నారు.

● పెద్దకడుబూరులో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎస్టీయూ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ఎంఈఓలు రాంమూర్తి, సువర్ణ సునియం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు స్వర్ణలత, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, తులసీరామ్, లక్ష్మణ్, బీరప్పలు పాల్గొన్నారు.


ఆదోనిలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీసీ ఫెడరేషన్ నాయకులు


హొళగుంద జడ్పీ ఉన్నత పాఠశాలలో..